వారణాసి ఉమా శ్రీరామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథలు





14.యురేషియా ?   30-09-25

ఈ రోజుల్లో యురేషియా అనే అను ఒక మాట వాడుకలోఉన్నది . కాబట్టి యురేషియా అంటే ఏమిటో చూద్దాము . యురేషియా అన్నది ఒక ఖండము . టర్కీ అండ్ మంగోలియా దేశాలను యూరేషియా దేశాలు అంటారు .

ఈ భూగోళము - ఆఫ్రికా , అంటార్కిటికా , ఆసియ , ఆస్ట్రేలియా , యూరోపు , నార్త్ అమెరికా , మరియూ సౌత్ అమెరికా అనే ఏడు ఖండాలుగా విభజించ బడి వున్నది . చాలా పెద్ద భూభాగాలు సముద్రము కారణంగా వేరు చేయబడినపుడు వాటిని ఖండాలు అని పిలుస్తారు , ఈ ఏడు ఖండాలలో యూరేషియా ఖండము అనే పదం లేదు . కానీ ఇది ఎక్కడనుండి వచ్చిందీ ? అంటే .

ఆసియా ఖండము మరియూ యూరోప్ ఖండము అని రెండు పేర్లు వున్నాయి కదా . నిజానికి -- ఆసియ మరియూ యూరోపు ఖండాలు విడివిడి ఖండాలు కావు. రెండు ఖండాలు అన్నట్లు భ్రమ కలిగిస్తాయి. ఈ రెండు ఖండాల మధ్య సముద్రము ఏదీ లేనందువల్ల , సిద్ధంత రీత్యా ఇవి రెండూ వేరు వేరు ఖండాలు కావు అని చెపుతారు . ఆసియా మరియూ యూరోపు ఖండాల యొక్క నేల అన్ని చోట్లా విడిపోయి {సెపెరేట్ ఐ }లేదు. ఎక్కడో కొన్ని చోట్ల మాత్రమే విడిపోయి ఉన్నది .అనగా ఈ రెండు ఖండాలు భౌతికంగా కలిసివున్న ఒకే పెద్ద భూభాగంగా ఉంటాయి .కానీ భూగోళాన్ని అర్థం చేసుకునే క్రమంలో - గ్రీకు శాస్త్ర వేత్తలు ఈ పెద్దభూభాగాన్ని "Ural ఉరల్ మౌంటైన్స్ ", "ఉరల్ అనే నది" , " కాస్పియన్ Caspian సముద్రము", మరియూ , "ది గ్రేటర్ Caucasus కాకసస్ మౌంటైన్స్" , అనేవి విడదీస్తూ ఉన్నాయని భావించి ,ఆ వూహ ఆధారం గా అతి పెద్దదిగా కనపడుతున్నఒకే భూభాగాన్ని ఆసియా మరియూ యూరోపు అనే రెండు ఖండాలు గా విడదీశారు . తరువాత కాలంలో నిజానికి ఈ భూభాగాన్ని రెండు ఖండాలుగా పిలవ వలిసిన పని లేదని ఒక్కటే ఖండము గా పిలివవచ్చును అని గ్రహించారు . ఇలా గ్రహించాక యూరోపు మరియూ ఆషియా అన్న రెండు మాటలను ఒక్కటిగా కలగలిపి యూరేషియా అని పిలిచారు. .యూరేషియా అన్నమాట ఆసియా యూరోపు ఖండాల నేల అన్ని చోట్లా విడిపోయి లేదని ఎక్కడో కొన్ని చోట్ల మాత్రమే విడిపోయి వున్నదని తెలుపుతుంది .దీనిమూలకంగా ఆసియా వారు యూరోపుకు , యూరోపు వారు ఆసియాకు వలసలు రావటం వీలైంది . యూరోపు మరియూ ఆషియాఖండాలు రెండింటి గురించి చెప్ప వలిసిన విషయము ఒక్కటే అయినపుడు యురేషియా అనే మాట వాడుతారు .

గ్రీకు శాస్త్రవేత్తలు యూరోపు మరియూ ఆషియా అనే రొండు ఖండాలు ఉన్నవని ఎందుకు అనుకున్నారో చూద్దాము

01 . ఉరల్ నది = ,ఉరల్ నదిని యురల్,లేదా యైక్ నది అని కూడా పిలుస్తారు. ఈ నది రష్యా మరియూ Kazakhstan కజకిస్తాన్ కుండా 2,428 కిలోమీటర్ల దూరం ప్రవహిస్తూ -యూరోప్ మరియూ ఆసియా .అనే రొండు ఖండాలను సృష్టిస్తునట్లు భ్రమ కలిగిస్తూ ఉంటుంది .యూరోప్ ఖండంలో ప్రవహించే ఓల్గా నది మరియూ Danube నది తర్వాతా ఉరల్ నదియే అతి పెద్ద నది . ఉరల్ అనగా నడుముకు పెట్టుకునే బెల్ట్ లాంటిది అని . ఒక బెల్ట్ మనిషి కింద భాగమును పైభాగమును విడదీస్తున్నట్లు - ఈ నది యూరోపు మరియా ఆసియా ఖండాలను విడ దీస్తున్నది అని అప్పట్లో భావించారు .

02 . ఉరల్ పర్వతాలు = భూ గోళాన్ని దానిలోని ప్రాంతాలను చిత్రించి చూపే వారు చేసే పనిని " Cartography " అంటారు . వీరు ఉరల్ పర్వతాలు మరియూ , ఉరల్ నది ఆసియా మరియూ యూరోపును విడదీస్తున్నట్లు చూపారు . Germany దేశము యురోపియను ఖండము లోనిది - అనగా యూరోపియన్ దేశము . మరి రష్యా ఏ దేశము ? రష్యా దేశాన్ని ఇటు యురోపియన్ దేశంగానూ అటు ఆసియా దేశంగానూ గుర్తిస్తారు .దీనికి కారణము ఉరల్ పర్వతాలు ఏర్పడిన తీరు ఏ . జర్మనీకి చెందిన నాజీ హిట్లర్ , ఉరల్ పర్వతాలు యూరోపియన్ ఖండానికి చెందుతాయి అనే వాదన చేసేవాడు . ఎందుకంటే ఈ ఉరల్ పర్వతాలకు రొండుపక్కలా ఉన్న జనావాసాలన్నింటిని కలుపుకుంటే ఐరోపా ఖండం యొక్క జనాభా- ఆసియా ఖండము యొక్క జనాభాను దాటుతుందని - అట్లాగా జెర్మనీ దేశము అతి పెద్ద జనసంఖ్య కలిగిన యూరోపియన్ ఖండానికి నాయకత్వము వహిస్తున్నదని చెప్పుకోవచ్చునని ఆయన ఆలోచన . దీని వల్ల రష్యా లోని కొందరు జనము తాము యూరోపియన్లము అన్న నమ్మకంతో - యూరోపియన్ దేశమైన జెర్మనీకి మద్దతు గా నిలుస్తారు అని కూడా హిట్లర్ ఆలోచన . హిట్లర్ రష్యా మీద దాడి చేయటం వెనుక - ఈ పర్వతాలు యూరోపియన్ ఖండానికి చెందినవి అని రష్యా చేత ఒప్పించాలన్న కోరిక కూడా వున్నదని భావిస్తారు .

03 - గ్రేటర్ కాకసస్ మౌంటైన్స్-- ఆ సియా మరియూ యూరోపు ఖండాలు ఒకదానినుండి మరొకటి విడి పడతాయి అనుకున్న చోట వున్నవే గ్రేటర్ కాకసస్ మౌంటైన్స్ .వీటి పొడవు 1200 km . ఈ పర్వతాలలో చిన్న కాకసస్ మౌంటైన్స్ అని, పెద్ద కాకసస్ మౌంటైన్స్ అని రొండు రకాలు .దాదాపు ఒక వంద కిలోమీటర్ల పాటు చిన్న కాకసస్ మౌంటైన్ మరియూ పెద్ద కాకసస్ మౌంటైన్ ఒకదాని పక్కన ఒకటి గా సమాంతరంగా పరుగులెత్తుతాయి . ఈ రొండు పర్వతాలను గురించి కలగలిపి చెప్పేటప్పుడు ది గ్రేటర్ గ్రేటర్ కాకసస్ మౌంటైన్స్ అని

చెపుతారు . ఈ పర్వతాలు "బ్లాక్ సీ "అనే చోటునుండి మొదలై "కాస్పియన్ సీ" అనే చోట ముగుస్తాయి .

04 . "బ్లాక్ సీ " ఇది అతిఎక్కువ పెద్ద నీటి మడుగు. 436402 చదరపు కిలోమీటర్ల వైశాల్యము కలది . ఇంతటి పెద్ద నీటి మడుగును సముద్రము అని పిలిచే సంప్రాదయాన్ని అనుసరించి దీనిని బ్లాక్ సి అంటారు కానీ ఇది సముద్రము కాదు .

05 .కాస్పియన్ సీ -- ఇదికూడా పెద్ద నీటి మడుగు . దీనికి ప్రపంచములోని అతి పెద్ద చెరువు అనే బిరుదు కూడా వుంది . దీని విస్తీర్ణము 371,000 చదరపు కిలోమీటర్లు. ఇంత విస్తీర్ణము కల నీటిని చూసి ఇవి ఏవో సముద్రాలు అని ఇవే యూరోపు మరియూ ఆసియా ఖండాలను విడదీస్తున్న సముద్రాలని - భూగోళపు మ్యాప్ ని తయారు చేసిన గ్రీకులు అనుకున్నారు .అందువలన మనము యూరేషియా అనే ఖండము పేరును చదవలేదు

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి

13. ఇష్టా గోష్ఠి **{01} 26-09-25**

ఈ ఇష్టా గోష్టి అనగా ఇద్దరు మరియూ ఇంకా ఎక్కువమంది మధ్య సంభాషణ . వారిష్టం వచ్చినట్లు వారు మాట్లాడుకుంటారు .మాట్లాడుకోవటం లో వున్న ఆనందాన్ని అనుభవిస్తారు . మనం పోయి వారిని విమర్శ చేయటానికి మనకేమీ ఏమీ లేదు. విమర్శ చేయాలంటే వారు ఎక్కడనుండి మొదలు పెట్టి ఎటు వైపుకు మాట్లాడుకుంటున్నారో మనకు తెలియాలి . కానీ వారు మనకు ఆ సంగతి తెలియ నివ్వటం లేదు .
ఇష్టాగోష్టి నుండి ఒక సంభాషణ {1}:-

" తపస్సు అనే దాని నుండి మెరుపు రంగు గల వేడిమి జనిస్తుంది."
"ఈ వేడిమి నుండి సత్యము - సత్యము ను జయింప చేయటానికి దేవతలూ జన్మిస్తాబు ".
" వేడిమి లేని చోట చీకట్లు ఉంటాయి "
"సముద్రుడు చేసే తపస్సు లోని వేడిమి ఏ సముద్రము ఉప్పొంగటానికి కారణము -ఉప్పొంగిన సముద్రము కెరటానికి కారణము- కెరటం కాలానికి కారణము - కాలము నుండి ఏ రాత్రి పగలూ యొక్క పాలన "
"కాలము యొక్క పాలన వలనేనే కాంతిలోను కంటిలోనూ కదలిక .కదలిక విశ్వాన్ని సృష్టిస్తున్నది ."
"సృష్టి కోసమని సూర్య చంద్రులు . సూర్యుని కోసమై భూ జనులు వున్నారు "

" నీవూ మరియూ నేనూ -- రుద్రుడు , వసువులు { వసువులు ఎనమండుగురు . వీరు సృష్టి సజావుగా నడవటానికి అవసరమైన మూలకాలు అనగా నేలపై పచ్చదనాన్ని - విశ్వము లోని అగ్నిని -- నీటిని ,గాలిని, నక్షత్రాలను , ఆదిత్యుడిని నిర్మిస్తూ వున్నారు },
"ఆదిత్యుడు , వెలిబుచ్చు ప్రకంపనాల శక్తీ మీద ఆధార పడి భూమి జీవిస్తున్నది"
" ప్రకంపనా లను మనకు అందచేస్తున్న - వరుణుడు , మైత్రేయుడు , అగ్ని మరియు అశ్వనీ మనము ఇష్టపడవలిసిన దేవతలు "

"స్త్రీ ఒక రాణి . ధనమును ప్రోగు చేయు రాణి ".
"ఆ ధనము జ్ఞ్యానము . దేనిని పోషించుకొనవలెనో   తెలుసుకున్న జ్ఞ్యాన మే ఆమె ధనము ".
"దేనిని పూజించుకోవలెనో తెలుసుకున్న జ్ఞ్యాన మే ఆమె ధనము ".
"స్త్రీల చే స్థాపితులైన దేవతలు మాత్రమే శాశ్వతత్వము నొందుతారు . శాశ్వతత్వము కల దేవతలే అన్నింటా నిండగలుగుతారు ."
"అంతటా కల దేవతల వల్లనే మానవులు తింటారు - శ్వాసిస్తారు ".
" దేవతల వల్లనే వినవలిసినదే విని- పలకవలిసినదే పలుకుతారు " .
"ఎవరు గుర్తించినా గుర్తించకున్నా , శాశ్వతులైన దేవతలు మానవుల వల్లనే , ఉనికి కలిగి వుంటారు . నిజాయతీ పరులను - నమ్మతగిన వారిని - దేవతలు తమ ఉనికిని ప్రదర్శించే సాధనాలుగా ఎంచుకుంటారు "

పై ఇష్టా గోష్టిలో .ఓ పెద్ద బ్రాహ్మణుడు - తన శిష్యునికి తన ఆలోచనలను ఎరుకపరుస్తూ వున్నాడు అని నాకు తోస్తూ వున్నది . కాకపోవచ్చును కూడా .

రచన సేకరణ వివరణ వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణఅఫ్ అమరావతి

12. చైనా సినిమా లో **"లీ"   23-09-25**

డైరెక్టర్ శుభ దర్సకన్ గారు తెలుగు హీరోయిన్ను కు సీను ఎక్సప్లయిన్ చేస్తూ వున్నారు ." అమ్మా మీరు హీరో గారిని అతిప్రేమతో ప్రేమించారు . విధి విచిత్రం కొద్దీ మీరు ఇద్దరూ ఇప్పటికే ప్రేమికులని తెలీని మీ పెద్దలు ,   పార్కులో ఒకరికొకరు పరిచయం అయ్యి-   మీకు అరేంజ్డ్ పెళ్లి చేద్దామని వివరాలు ఇచ్చి పుచ్చుకున్నారు .
ఆ వివరాల ప్రకారం , హీరో తన గురించి తానూ మీకు చెప్పుకున్నట్లుగా "మూడులక్షల జీతగాడు కాదని - అతని జీతము కేవలము 299990   రూపాయలేనని , ఇన్కమ్ టాక్స్ పోగా వచ్చేది ఇంకా తక్కువని , అతని వయసు 30 కాదని 31.02 అని. . బెంజ్ కారు కొని దాన్ని పోషించే స్తోమత లేక అమ్మి వేసాడని , అతడు చెప్పిన విధంగా అతనికి ఒక్కరు కాదు

ఇద్దరు ఆడపడుచులు వున్నారని , ఇటీవల చని పోయింది అతని పెంపుడు తల్లి ఏ కానీ కన్నా తల్లి కాదని మీకు తెలుస్తుంది . ఈ నిజాలు తెలిసినాక కలిగిన తెలివితో మీరు హీరో గారి లవ్ ను గంబీగా రిజెక్ట్ చేస్తారు . దాంతో అతడు- అసలు ఏమైందో తెలుసుకొని - మిమ్మల్ని ఎంతో బ్రతిమాలు కుంటూ తనకు ప్రేమ బిక్ష పెట్టవలెనని ప్రాధేయపడతాడు . ఇక నాకు పెళ్లి కాదేమో నాని అతడు పడే బాధ చూడలేక సప్తలోకాలు బెంగటిల్లుతవి . ఇహ సప్త ఋషులూ మీకు కనపడి , " ఓ పిల్లా నీవు పెండ్లి చేసుకొని గృహస్థాశ్రమామును స్వీకరించి భూలోకాన్ని సర్వతో ముఖాభివృద్ధి చేయమని ,
స్వర్గ నరకాలో తగినంత మంది జనం లేక అవి పాక్షికంగా మూత పడే సంకట పరిస్థితులు రాకుండా చూడమని మిమ్ము వేడుకుంటారు . మీరు లోక కళ్యాణం లో మీ కళ్యాణం యొక్క పాత్రను గుర్తెరిగిన వారై హీరో తో పెళ్ళికి ఒప్పుకుంటారు . ఇప్పటి ఈ సీనులో మీరు ఆకాశం లోని సప్తఋషి మండలం వంక చూస్తూ , వారికి వారు కోరిన వరాన్ని అనుగ్రహిస్తున్న ఫీలింగ్లు చూపిస్తూ " సరే మనము పెండ్లాడదాము చిత్తూ "హీరో తో చెప్పాలి . మీమొఖంలో ఈ లోకం పై అనంతమైన కరుణ కనపడాలి .అదీ ఇక్కడ మనకు చాలా ముఖ్యము " అని చెప్పాడు .

"ఛీ. లక్షలాది మంది పెళ్లికాని యువతులకు ఆదర్శ మూర్తిగా ఉన్న నేనూ - ఆ రకంగా కంప్రమైజు ఐ మాట్లాడటమా ? నేను ఆ డైలాగ్ చస్తే చెప్పను . సీన్ మార్పించండి " అన్నది హీరో ఇన్ .

"అట్లా కాదమ్మా .. మన సినిమా చైనా ,జపాన్, కొరియా, దేశాలలో కూడా విడుదల చేస్తాము , చైనా హీరో కూడా తెలుగు వాడిలాగానే మీకు అబద్దాలు సుభద్దాలు చెప్పి అవి బయట పడినాక - మీ వంక ప్రార్ధనా పూర్వకంగా చూస్తూ " చాన్ లీ లీ " అని అని విలపిస్తాడు . అప్పుడు మీరు " చాన్ లీ బొమ్ " అంటారు . "అంటే పోరా వెధవా పో" అని . అట్లాగ్గా మీకోరిక ఆ చైనా సినిమాలో తీరుస్తాము . అందుకని ఇప్పటికి ఈ తెలుగు సినిమాని గట్టెక్కించండి " అని కోరాడు డైరెక్టర్ .

"ఏమండి డైక్టర్ గారూ .. నాకూ కూడా చైనా భాష కొంచేములో కొంచేముల వచ్చు . చైనా సినిమీ లో నేను హీరోచెంప పగల కొట్టి " ఛీ చెంలే " అని డైలాగ్ చెపుతాను . అందుకు మీరు సరేనంటే ఇప్పుడు నేను సరేనంటాను . ఒకే నా ?

" అమ్మా " ఛీచెంలే " అంటే "ఛీ పోరా కుక్కా " అని కదా అర్ధం . మీరు అట్లా అనదలుచుకుంటే అట్లాగే అనండి . చైనా లో పరిస్థితి ఇక్కడికన్నా ఇంకా ఘదిరేట్లు జటిలంగా వుంది . అక్కడ మీ ఈ డైలాగ్ కి కాసుల వర్షం కురుస్తుంది కావచ్చు . తెలుగు నేలపై ఇంకా అంతటి పరిస్థితి రాలేదు "

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ

11.టోటల్లి రిజెక్టెడ్ **21-09-25**

ఒకాయన ఎంతనో ప్రయాసపడి , తాను వెతుకుతున్న ఇంటిని పట్టుకున్నాడు ." ఏమండీ ..మీకో అమ్మాయి వున్నదని పెండ్లి సంభందాలు చూస్తూ వున్నారని విని కొండంత ఆశతో వచ్చాను . " అని ఈయన ఇంటి ఆయనతో చెప్పాడు
." ఆ చెప్పండి " అని ఇంటి అయన ఈయనకు కూచీ చూపి కూకో పెట్టాడు .
"అయ్యా పిల్ల పేరేమిటో ?"
" బుద్దా౦గి " "
" బుద్దా౦గి " యా ?" అదేమీ పేరండి? . ఇలాంటిది నేను ఎన్నడూ వినలేదు "
"రత్నాంగి , చిత్రాంగి ,లాగానే ఇది కూడా ఒక పేరు . కోటి పేర్లను పరిశీలించి న చివరన దైవికంగా మాకు తోచి, మాకు నచ్చి , మేము పెట్టుకున్నాము . మధ్యలో మీ కేమిటి ?'
"అవును నిజమే . సరే విషయాలు మాట్లాడుకుందాము నా "
"మాట్లాడేందుకు ఏముంది ? . యూ అర్ టోటలీ రిజెక్టెడ్. మా పిల్లపేరునే అర్ధం చేసుకోలేని మీరు మా పిల్లనేమి అర్ధం చేసుకుంటారు ? క్రొత్తగా వున్నా మా పిల్ల పేరునే ఆమోదించలేని మీరు , క్రొత్త కోడలిగా ఆమెను ఏమి ఆమోదించగలుగుతారు ? ఇహ మా పిల్ల కాపురానికి ఏమి సుఖశాంతులు ఇవ్వగలుగుతారో ? మీకు సువిశాల హృదయం లేదు . ఉంటే "" బుద్దా౦గి " యా ? " అని అలా దీర్ఘం తీసేవారే కాదు .నో రిజెక్టెడ్ అంటే రిజెక్టెడ్ ఏ . వెళ్ళి పోండీ "

ఈ కథా చదివి " బుద్దా౦గి " యా ? అదేమీ పేరు మేము ఎన్నడూ వినలేదే ? అని దీర్ఘం తీసిన వారికి, మరియూ ఈ పేరు ఏదోగా వుండే అనుకున్న వారికి . అబ్బాయి కనుక ఉంటే వాడికి ఎన్నటికీ పెళ్లికాదు అని వివాహ సంభవుని ఉవాచ .

"కాదు కాదు ఆపేరు కేంటి ? క్వయిట్ నాచురల్ గా వుంది అన్నవారు ఎవరన్నా ఉండి , వారికి కూడా అబ్బాయా ఉంటే వాడికి కూడా పెళ్లికాదు అని వివాహ సంభవుని ఉవాచ. ఇటుల ఎందుకంటే ?
పిల్ల గల వాళ్ళు ఎంతో అలోచించి ఎంతో శోధించి పెట్టిన ఆ పేరు , మీలో ఎటువంటి ఆసక్తిని రేకెత్తించలేక పోయింది కదా ? పిల్ల పేరు మీదనే ఏ ఆసక్తి లేని మీకు-- మీదను , ఆ పిల్ల సంభందం మీదను ఏమి ఆసక్తి వున్నది అని నమ్మాలి ? ఏ ఆసక్తీ లేని మీతో మాట్లాడి ఇక ఏమి ప్రయోజనము ? అందువల్ల కూడా మీరు టోటలీ రిజెక్టెడ్ .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కథ .

10.పిల్లికి ప్రాబ్లెమ్ ఇవ్వొద్దు - ఇట్లు దేముని పిల్లి   17-09-25

ముందుగా రామకృష్ణ లింగడు చెప్పిన ఒక సూక్తి ముక్తావళి -{ ఒకటి} ఉల్లి - లేని వంట - సొండు లేని గంట.
{రెండు} కోలా కొబ్బరి కాయ-- .కొబ్బరికాయ కొట్టి అందులో నీరు వంచేసి ఆ చిప్పలు ఒకదానిలో కోలా ఇంకోదానిలో స్ప్రైట్ పోసి దేవునికి నివేదిస్తే వున్న అన్ని అష్టైశ్వర్యాలు మీ సొంతమౌతాయి .
ఇక కథలోకి జంపు --- పిల్లి మనకు ప్రాబ్లమ్లు ఇస్తుంది కానీ మనము పిల్లికి ప్రాబ్లెమ్ ఇవ్వలేము.

పిల్లి ని ఇంట్లోకి ఏలో చేస్తే   ఇచ్చే ప్రాబ్లంలు ఏటో అంటే - అది వేటాడి తెచ్చుకున్న పిట్టా పిచ్చుక ఎలుక ఉడుత వంటి వాటిని మనింటి అటక మీదనే నే దాచుకుని బాగా మగ్గినాక తింటుంది . మన పక్కలు మన దిళ్లు మన దుప్పట్లు   మనపిల్లలా వాడుకొని అందులోనే చుచ్చుకి పోస్తుంది . అందులోనే కక్కుకుంటుంది . మనకు ఇంత ప్రాబ్లమ్ ఇస్తున్న పిల్లికి మనము కూడా ఎదో ప్రాబ్లెమ్ ఇద్దామని - దానిమీద పిస్తోలు పెట్టి కాల్చాము అను కొండి - జమాయిగా తప్పించుకుని పోతుంది . దాని దెగ్గర అంత చాక చక్యం ఉంటుంది . చాక ఛేక్యం వున్నవారికి ఎవరూ ప్రోబ్లం ఇవ్వలేరు .

నేనేమిటి ?పిల్లికి ప్రాబ్లెమ్ ఇవ్వకుండా వదిలేయటం ఏమిటి ? అనే పంతానికి పోయి న రామకృష్ణ లింగడు , ఒ గిన్నలో పలు పాలు పోసి పిల్లి గిన్నె దెగ్గరికి రాగానే దాని మీద ఓ మేదరి గంప పడేట్లు ఏర్పాట్లు పెట్టినాడుట . పిల్లి గంప కింద చిక్కగానే రామలింగడు ఆ గంప మీద డాబిడీ దిబిడే బాది పిల్లి కెవ్వు మనేట్లు చేసాడట .అంటే పిల్లికి ప్రాబ్లెమ్ ఇచ్చాడు ? అనేగా .

మా ఇంట్లో కూడా ఓ పిల్లి వుంది , అది నాకు ప్రోబ్లెము ఇస్తూ ఉంటే నేనూ దానికి ప్రాబ్లెమ్ ఇద్దామని ఓ ప్లాన్ వేసాను . మొదటిగా - ఇంత పెరుగు పోసి అందులో గుప్పెడు అన్నము వేసి దాన్ని ఓ కంచములో వేసి పిల్లికి ఆఫర్ చేసాను . ఇదే ఆఫర్ ప్రతి రెండు గంటలకూ ఓ సారి అన్నట్లు చేసాను . ఇహ పిల్లి ప్రతి రెండు గంటలకూ మా ఇంటికి రాను కంచం లో వున్నది మెక్కి పోనూ అలవాటు చేసుకుంది .ఇట్లా దానికి ఓ వారం అలవాటు చేసాక - కంచానికి కాస్తపెరుగు మాత్రం రాసి వదిలేసాను . పిల్లి వచ్చి కంచంలో ఎదో, ఎంతో ఉంటుందని ఆశించి - ఏమీ లేక నిరాశ పడి వెళ్లి పోయింది . కానీ మళ్ళీ రెండుగంటల తరువాత అదే ఆశ తో వచ్చి అదే నిరాసతో తిరిగి పోయింది . ఇట్లా చేస్తే పిల్లి రాదు , అని అలోచించి ఎప్పుడో ఒకప్పుడు- ఎదో ఒక రోజు అన్నట్లు - ఇంత పెరుగు అన్నం అదే కంచము లో ఉంచుతూ వచ్చాను . ఇది

నూటికి కోటికి ఒకసారి అన్నట్లు . దీనితో ఆ పిల్లి ఆశతో మా ఇంటి చుట్టూతిరిగి నిరాశగా తిరిగి పోయేది . ఆశకల్పించి నిరాశను రుచి చూపించటం , వృధాగా మా ఇంటి చుట్టూ తిరిగేట్లు చూడటమే నేను పిల్లికి ఇచ్చిన ప్రాబ్లెమ్ .

ఒకనాడు అర్ధరాత్రి ఒక పెద్ద పిల్లి -పిల్లులకు పెద్ద దేముడు అనుకుంటాను -- నాకలలో కనపడి "నువ్వు ఓ నాపిల్లికి ప్రాబ్లెమ్ ఇస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది . అందుకని నీకో శాపం ఇస్తున్నాను పుచ్చుకో " అన్నది.

"పిల్లి శాపానికి ఉట్లు తెగవని మాకూ తెలుసులే . ఏంటాశాపం ? అని అడిగాను .

"నువ్వు ఏ తీర్ధ యాత్రకు వెళ్లినా ఎదో ఒకటి రెండు చోట్ల తప్ప - నీవు అనుకున్నట్లు అక్కడ ఏమీ ఉండదు . తినాలనుకున్నపుడు తినటానికి దొరకదు . దొరికినపుడు తినలేవు . చూపులకు చక్కగా వున్నది రుచిలో ఛండాలంగా ఉంటుంది . అదితప్ప ఇంకోటి ఆ ఊర్లోనే అమ్మరు . అరిటి పండు అక్కడ అపురూపం . చూడాలన్నది మూసి ఉంటుంది . గతిలేక చూసింది డబ్బులు గుంజే వాళ్ళ అడ్డా ఐ ఉంటుంది . ఫొటోల్లో అందంగా కనపడ్డది - నువ్వు చూసినపుడు డస్ట్ బిన్ లాగా వాడబడుతూ వుంటుంది . పవిత్ర భావనలు , మనః శాంతిని, ప్రసాదించాల్సిన క్షేత్రాలలో తీర్ధ పురోహితులూ - బిచ్చగాళ్ళు నిన్ను పీక్కు తింటారు . పుణ్య నది అనుకుంటూ మునిగి లేచి చూసేసరికి మా శత్రువు ఐన కుక్క శవం నీకాళ్లకు అడ్డు పడుతుంది " ఇదే నా శాపం అన్నది . అని అదృశ్యం అయిపోయింది .
ఇరవై ఆరు వేలకే ఆరవై ఆరు పుణ్య క్షేత్రాలు అని ఎవరో టూర్ ఆపరేటర్ ప్రకటన ఇస్తే - నేను ఊక్కుంటూ ఆ టూర్ వెళ్ళాను . అయితే అంతా కూడా పిల్లి ఇచ్చిన శాపం ప్రకారమే జరిగినట్లు అనిపించింది . అందుకని మీరు ఏ పిల్లికీ కూడా ప్రాబ్లెమ్ ఇవ్వొద్దు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ

9.శని గాని పెండ్లాము **16-09-25**

ఇది ఇండియా కాబట్టి ఇక్కడ శని కి, శకునికి కూడా ఫాన్స్ వుంటారు . ఈ కధకు "శని దేవుని పెండ్లాము" కు బదులు "శని గాని పెండ్లాము" అని పేరు పెట్టినందుకు వారు నన్ను తప్పు పట్టకుండా ఉందురు లే అని కోరుచున్నాను .

ఒకనాడు - సూర్య దేవుడు శని దేవునితో " శాశ్వతబ్రహ్మచారులుగా వుండవలిసిన వారికి కూడా భార్యలు లభించి , వారికి వార్షిక కల్యాణాలు కూడా జరుగుతూ ఉండగా - నీకు

మాత్రము పెండ్లి ఐ పెళ్ళాము రాక పోవటానికి నీ నెత్తిన ఏ శని ఉందిరా ?" అని పలకరించాడు .

అప్పుడు శని " సూరయ్య మామా పెండి చేసుకోవాలని నాకూ మా బాగా వున్నదే . కానీ ఈ శని గాడికి తగ్గ పిల్ల ఎక్కడున్నదీ ? నేను పట్టినప్పుడు పట్టే ఉడుం పట్టు వంటి పట్టు పట్టగలిగిన పడతి ఉంటే తప్పక పెండ్లాడుతాను . మరి నాకు సమఉజ్జీని చూపు . " అన్నాడు .సమ ఉజ్జీ దొరక్క పోవటమే తన పెండ్లి కాకపోవటానికి లేటు కారణం అన్నట్లు .

"సరే - నాకు తెలియంది ఏముంటుంది . ఇదిగో నా ఈ కిరణం పడిన చోట తిన్నగా చూడెం . అక్కడ ఒకడు   ఎట్లా మాట్లాడుతూ వున్నాడో చూస్తే వాడి నెత్తిన ఫిమేల్ శని ఎక్కిందని నువ్వే ఒప్పుకుంటావు . శని ముండాకొడుకు వి, నువ్వు ఇక్కడే ఉండగా వాడు తనకేదో   శని పట్టినట్లు ఆలోచిస్తూ ఉండటమే ఫిమేల్ శని అనేది ఒకటి ఉన్నదని - అది వాడిని పట్టింది అనటానికి మనకొక రుజువు . ఆ ఆడ శని నీకు తగిన పోరి - ఫో - పోయి పెండ్లాడు పో " అన్నాడు సూరయ్య మామ .

శని తిన్నగా కిందకు చూసాడు . అమృతాన్ని పంపిణీ చేసిన జగన్మోహినీ రూపాన్ని మించిన రూపము కలదొకతె ఒక ఆటో వాడి నెత్తిన కూచొని కనపడింది . మన శని గాడు చూస్తుండగానే ఒక స్త్రీ వచ్చి " ఏయ్ ఆటో" - కలెక్టర్ గారి ఆఫీస్ కెళ్ళి - అక్కడ వారిచ్చిన కాగితాలు తీసుకెళ్లి-- సీయం గారి ఆఫీస్ కు వెళ్లి - వాటిని అక్కడ ఇచ్చి - మరల తిరిగి ఇక్కడికే రావాలి . ఇలా రానూ పోనూ కి - నేను ఎప్పుడూ రొండువందలు ఇస్తూ వుంటాను . కానీ ఇప్పుడు వేయి రూపాయలు ఇస్తాను .వెంటనే బయలు దేరు .నాకు ప్రతినిమిషమూ కోటి రూపాయలకు సమానము " అన్నది . ఈ కాగితాల వల్ల ఆమెకు కోటి రూపాయల లాభం ఇచ్చే- చింతపండు సప్లై కాంట్రాక్ట్ వస్తుంది . అందుకని ఆమె అంత దూకుడులో వుంది .

అప్పుడు ఆటో వాడు " ఊరుకోవమ్మా... ఊరుకో - "ఏయ్ ఆటో" అని ఏమిటా పిలవటం . మాకేమి రెస్పెక్ట్స్ లేవా ? "ఓ ఆటో సారూ "కిరాయికి వస్తావా ? " అని అడగలేవా ? " అని చిందులేశాడు .
ఫిమేల్ శని ఏ ఈ పని చేసి - ఆటోవాడికి వేయి రూపాయల గిరాకీ పోగొట్టిందని శని గాడ్ నిశ్చయంగా తెలుసుకొని - అమీ తనకు తగిన జోడి అని గుర్తించి ఆమెను పెండ్లాడి పెండ్లాముగా చేసుకుని సుఖంగా కాపురం చేయసాగాడు .
ఎన్ని విప్లవాలు వచ్చినా గానీ , ఎందరు విప్లవకారులు ఎన్ని విప్లవ కవిత్వాలు రాసి భోదించినా గానీ - ఆటో వాళ్ళు " ఆటో సారూ " అని ఎవరిచేతా పిలిపించుకోవాలని కోరుకోరు .మమ్మల్ని సగౌరవంగా "ఆటో సారూ " ని పిలవాలి అంటూ వారు ఏ ఉద్యమాలు కూడా చేయరు .ఒరే ఆటో అన్నా కూడా సర్దుకు పోతూ వుంటారు .ఎందుకంటే - " సారూ " అని

పిలిపించుకోవాసే బుద్ధి తమలో కలుగ గానే శని గాని పెండ్లాము - శని గనికన్నా ఇంకా పవర్ ఫుల్ ది - వచ్చి తమ నెత్తిన ఎక్కతుందన్న జ్ఞ్యానమును వారు కలిగి ఉండటమే .

ఇప్పుడు నీతి వాక్యము ఏమిటంటే " మీరు ఆటో వాడిని ని గానీ, తాపీ మేస్త్రీ ని గానీ, ఇంకా ఇలాంటి వాళ్లనే గానీ "సార్" అని పిలిస్తే వాళ్ళు - " మీరు శని దేముని పెండ్లాన్ని లేపుకు వచ్చిన మనిషి అన్నట్లు చూసి   భయ పడతారు . వారి ఆ భయాన్ని చూసి ఏ మనము వారందరినీ "సార్ "అని పిలవలేక పోతాము

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ   .

8.మూడు కన్నుల మెదడు   14-09-25

"ఫాల నేత్రము" అనగా నుదిటి పై కన్ను లేదా "మూడో కన్ను" అనేది ఒక్క మన మతములోనే ఉన్నదా ? వేరెక్కడనైనా ఉన్నదా ? అని ఆలోచిద్దాము . ప్రపంచము మొత్తము మీదా 10000 కి మించిన చిన్న చిన్న మతాలు ఉన్నాయని గూగుల్ చెపుతుంది . "మూడో కన్ను" అనేది ఒకటి ఉండటానికి వీలు వున్నది అని, మానవ జాతి యొక్క శాంతి సౌఖ్యాల కోసమై దేముడు ఈ మూడవ కన్ను ను తప్పక కలిగివుండాలని , -- ఓ చిన్న మతాన్ని సృష్టించిన విగ్న్యులు అభిప్రాయ పడ్డారు . వీరు కూడా మన లాగానే మూడవకంటిని భావన చేసి , దానిని తమ దేముని కి ఏర్పరిచారు . అనగా మూడవ కన్ను కల దేముడు వేరే మతములలో కూడా వున్నాడు అని .

మూడవ కన్ను వున్నదని , మూడవకంటిని మానవులు కూడా సాధించ వచ్చునని మతాలు చెప్పగా , దానిని సాధించ తలచినవారు ముక్కంటి ని రూపాన వుండే దేముని ఆరాధిస్తారు . ఈ ముక్కంటి మనకు శివుడు .

హిందూ మతము ఏమిటి ? దాని దేవీ దేవతల రూపము లు దేనికి సంకేతము ? అనే విషయము మీద హిందూ గ్రంధాలలోనే ఎక్కడో ఒకక్కడ చెప్పబడేవుంటుంది .కానీ ప్రవచన కర్తలు దానిని మరుగున పడేస్తూ వుంటారు . కనపడుతున్న రూపము దేనికి సంకేతము ? అన్న దృష్టితో హిందూ మతాన్ని అధ్యనం చేసిన వారు చెప్పిన దానినుండి నేను గ్రహించింది మీకు తెలియ పరుస్తాను . వందమంది ప్రజలలో 80 మంది సామాన్యులే వున్న మతములో "దేముళ్ళ గురించి   కొన్ని సంకేతము లు ఏర్పరచటము " అన్నది పామరులలో ఆసక్తిని మరియూ ఆలోచనను రేకెత్తించటం కోసమే జరుగుతూ ఉంటుంది

ప్రపంచ ము మొత్తము మీద 4,000 నుండి 10,000 లకు పైబడిన మతములు వున్నవి . దేముడు ఏమిటి ? నేను ఏమిటి ? నేను దేముడిని అర్ధం చేసుకోగలనా ? నన్ను నేను అర్ధం

చేసుకోగలనా ? అన్న ఆలోచనల నుండి ఏ అన్ని మతాలు వుధ్భవించినవి . అందులో ని ఒక మతము ఇలా చెపుతుంది .
" మనిషి మెదడు రెండు భాగాలుగా వున్నది . ఇది కాదనలేని సత్యము .ఇందులో ఒకటి మంచి ఆలోచనలు , రెండోది చెడు ఆలోచనలు కలిగిస్తూ ఉంటుంది అని ఒక వూహ . ఈ రెండు భాగాలూ రెండు కనులకు అనుసంధానము చేయబడి వున్నవి అనుకుంటే ఒక కన్ను మంచి చూచుట లోనూ మరొక కన్ను చెడు చూచుటలోనూ ఆసక్తి కలిగి ఉంటుంది. ఇట్లాగే చెవి కూడా -- ఇది ఒక ఊహ .

మరి ఇటు మంచీ , అటు చెడూ, కాని విషయము ఏదీ ఉండదా ? అంటే ? ఉంటుంది . మరి దీనిని చూచునది ఎవరు ? ఎవరూ అంటే మెదడులోని రెండు భాగాలనూ జత కలిపే భాగము ఒకటి వున్నది . అది చూస్తుంది . ఈ భాగానికి వైద్య పరి భాషలో "corpus callosum " అని పేరు . కుడి ఎడమలుగా విడి పోయి వున్న మెదడు లోని నరాలు ఈ "corpus callosum " అనే చోట ఒకదానితో ఒకటి కలుసుకుంటాయి . కలుసుకొని మెదడులో ని రెండు భాగాలనుండి వచ్చిన సమాచారాన్ని కలగలిపి చదువు కుంటాయి. సమాచారంలో వున్న మంచి చెడుల నుండి అవసరమైన దానిని పుచ్చుకొని అనవసరమైన దానిని తోసిపుచ్చుతాయి . ఇట్లగా "నిష్పక్షపాత ధోరణి" అనే దానికి బీజం పడుతుంది . ఈ నిష్పక్షపాత ధోరణి ఏ మానవుల కు వుండవలిసిన మరో కన్ను . "నిష్పక్షపాత ధోరణి" ని పెంపు చేసుకోవటమే మూడవకన్ను సాధించుకోవటం అవుతుంది .

పేరు చెప్పకుండా నేను ప్రస్తావిస్తున్న మతములో చెప్పిన దాని ప్రకారము , మెదడులో ని రెండు భాగాలు త్రాసు లోని రెండు సిబ్బుల వంటివి . ఒకటి చెడు వేపు మరొకటి మంచి వేపు మొగ్గుతూ ఉంటుంది .కాటా ముల్లు ఎటువైపూ మొగ్గకుండా, ధర్మ కాటా - సాధించటానికి వీలున్నట్లు - మన ఆలోచనలు చెడు వైపుకు కానీ మంచి వైపునకు గానీ మొగ్గకుండా సాధించటానికి వీలుంది. ఇదే మూడవ కన్ను అనుకుంటే మానవులందరూ ఈ మూడవ కంటిని సాధించే వీలు వున్నది .

ఎవరిపట్లా ఏ మొగ్గూ చూపని తత్వము దేముడు కలిగి వున్నాడు అని చూపటానికి అని , దేమునికి మూడో కన్ను ఉన్నట్లు చూపుతారు . లయకారుని రూపములో శివుడు ఎవరి పట్లా మొగ్గుచూపని దేమునిగా నిరూపితుడై వున్నాడు కాబట్టి హిందువులు ఈ మూడో కన్ను ను శివునికి అమర్చారు .

మంచి చెడు ,లాభం నష్టం , తన మన , సుఖము దుఃఖము అనే ఈ విషయాలపై మొగ్గు చూపకుండా లేదా వాటికి అతీతంగా ఆలోచించటం నేర్చుకున్న వాడు -- తన ఆలోచనా రీతి వల్ల కలిగిన శక్తితో -- వర్తమాన కాలంలో మూడు రోజుల తరువాత ఎదురు కాబోయే క్లిష్ట పరిస్థితులను అంచనా వేసి వాటిని భస్మం చేయగలుతాడు . అంటే ఆ క్లిష్ట పరిస్థితులు

అన్నవే   ఏర్పడకుండా ఆపగలుగుతాడు ."ఆపగలుగుట" అనే మాటకు బదులు "భస్మము చేయగలరు" అనే మాటను ఎందుకు వాడారు అంటే? -అవి తిరిగి ఏర్పడవు అని చెప్పటానికే ఆ మాటను వాడారు . భస్మము అయినవి తిరిగి ఏర్పడవు లేదా మొలకలు ఎత్తవు కదా ? శివుని కంటి మంటలో మన్మధుడు భస్మము అయినాడు అని చెపుతారు . ఆ భస్మములో నుండి మన్మధుడు తిరిగి మొలకెత్తలేక పోయినాడు . మన్మధునికి తిరిగి రూపము కలిగించడంలో దేవతలే ఆసక్తులైనారు . ఇలాంటిది దృష్టిలో పెట్టుకొని మూడవకన్ను వలన భస్మము కావటం అనే భావన వ్యాప్తి లోకి వచ్చి జనుల ఆమోదం పొందింది .

ఎటువైపు మొగ్గుచూపని ఆలోచనా విధానం ద్వారా క్లిష్ట పరిస్థితులు ఏర్పడకుండా ఆపగల శక్తి సాధించ వచ్చునని ఆ శక్తీ ఏ భస్మము చేసే శక్తీ అని చెప్పబడింది .అనేక క్లిష్ట పరిస్థితులు ఏర్పడకుండా ఉండేందుకే శివుడు మూడో కన్ను తెరుస్తాడు .

లౌకికంగా ఆలోచించి అపుడు కూడా --నిష్పక్షపాత ధోరణి - అనే దానిని ఎవరు అవలంభించినా గానీ వారి వల్ల లోక కళ్యాణమే జరుగుతుంది . లోకంలోని ఈ వివాదాలు ఈ విభేదాలు పక్షపాత ధోరణి వల్లనే మొలకలెత్తు తున్నవి కదా అనుకోవాలి.

వారాణసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత రచన .



UMA DEVI - WRITERS BELOVED WIFE

7.పెళ్ళాం చెబితే వినాలి ? 12-09-25

విశ్వనాధం గారు ఓ కాంట్రాక్టర్ . తానూ వేదాము అను కున్న టెండర్ కి తుది రూపం ఇచ్చి సంతకాలు చేసి , కంప్యూటర్ ముందు కూచున్నా కొడుకును ఉద్దేశించి "ఒరే రఘుపతి ఇప్పటికి ఈ పని పూర్తి అయిందిరా . లే , లేచి, నాలుగుగంటల ముప్పై ఒక్కటో నిమిషాన ఇంటి గుమ్మం దాటి , బయట కు అడుగుపెట్టి ఐదుగంటల పద్దెనిమిదో నిమిషాన ఈ టెండర్ ను టెండర్బాక్స్ లో వేయి . పంతులు గారు నిర్ణయించిన కాలానికి ఒక్క నిమిషము ముందు అయినా , ఒక్క నిముషము వెనక అయినా ఈ టెండర్ మన మనకు దక్కదు . నాదీ గారెంటీ " అన్నాడు .

రఘుపతి చటుక్కున లేచి తండ్రి దగ్గరకు కదల బోయాడు . ఇంతలో రఘుపతి భార్య లావణ్య భర్తను సమీపించి " ఏమండీ వస్తూ వస్తూ - అమృత కూల్ డ్రింక్స్ షాప్ నుండి పిల్లాడి కోసమని "బాదాం మిల్క్ విత్ రోజ్ పెటల్స్ "పట్టుకు రండి . వాడు దానికోసం ఒకటే ఏడుపు " అన్నది

" అమృత " ఇక్కడున్నదా ?. నేను ఈ మూలకు పోతూ ఉంటే అది ఆ మూలకు వున్నది .అయినా మన బుడ్డోడికి ఇంకా ఆరు నెలలు కూడా నిండలేదు . వాడికప్పుడే ఆ బాదాం మిల్క్ కావాలని అడగటం వచ్చిందా ? అని విసుక్కున్నాడు . తండ్రి అన్న టైం లిమిట్ దాటి పోతుందేమో ? అనే టెన్షన్ లో అట్లా విసుక్కున్నాడు అనుకుందాము. .
" ఎం వాడు మనిషి కాదా ? వాడికి అడగటం తెలీదా ? వాడు పెదాలు చప్పరించే దాన్ని బట్టి వాడు "అమృతా నుండి "బాదాం మిల్క్ విత్ రోజ్ పెటల్స్ " తెమ్మని అడుగుతున్నాఅడుగుతున్నాడని నాకు తెలుస్తోంది . మీరు తీసుకు రండి " అన్నది మొండిగా .

వింటున్న విశ్వనాథం గారికి కంగారు పుట్టుకొచ్చింది . కొడుకూ కోడలూ ఇలా మాట్లాడుకుంటూ ఉంటే-- అనుకున్న టైం కు కొడుకు బయలు దేయగలడా అని . టెండర్ చేజారి పోతుందా ఏమో అని . అందుకని అయన కలుగ చేసుకొని " అట్లా మొండిగా మాట్లాడ వద్దురా .. కాస్త పెళ్ళాము మాటకూడా వింటూ ఉండాలి " అన్నాడు . ఈ విశ్వనాథం గారు ఏనాడూ పెండ్లాము మాట విన్నవాడు కాదు .ఆమె పాలిట సింహ స్వప్నంలాగా కాపురం చేసాడు . కానీ ఇప్పుడు , ఈ రోజునే ఇట్లా మాట్లాడటం " అని చెప్పి భేతాళుడు, తాను చెపుతున్న కథను ఆపుచేసాడు .

" అయితే నీ ప్రశ్న ఏమిటి ?' అని విక్రముడు అడిగాడు .
" ఆ ఏమీలేదు . " పెండ్లాము మాట వింటూ వుండాలిరా" అని - తండ్రి కొడుకు కు చెప్పటం లో మనుమడి మీద మమకారము నిండి ఉన్నదా ? లేక తొందరగా నీ పెండ్లాన్ని వొదుల్చుకోరా అన్న హెచ్చరిక ఉన్నదా ? పెండ్లాము మాట వినటం మంచిది . అన్న సలహా ఉన్నదా ? ఏమున్నది ? ఇది నీవు తేల్చి చెప్పాలే .ఇది కాక ఆ పిల్లవాడు "బాదాం మిల్క్ విత్ రోజ్ పెటల్స్ " నే కోరాడని నీకు నమ్మకం కుదురు తున్నదా ? లేక అరుణ అబద్ధము ఆడి వున్నదని నీవు అనుకుంటూ ఉన్నావా ? నీవుఇది కూడా తేల్చి చెప్పాలే . ఒకవేళ అరుణ అబద్ధము ఆడితే ఎవరికోసమని అబద్ధము ఆడింది అనేది కూడా నీవే తేల్చి చెప్పాలి " అన్నాడు భేతాళుడు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కధ

6.బంధు దోష నివారణ **09-09-25**

"బంధు దోష నివారణార్ధం బాల కృష్ణం భజే "

"పితృ దోషం " అనగా తండ్రి వలన పిల్లలకు ఎదో కీడు వున్నదని ప్రచారం చేసి చేసి దానికి నివారణగా గ్రహశాంతులు , ఉపశాంతులు చెప్పి డబ్బు గడించే వారున్న యుగమిది . ఇదే కోవలో బంధు దోషం అనేది ఒకటున్నది అని ప్రచారం చేసే చిక్కుడు స్వామీజీ అనే అయన నాకు తారసపడ్డాడు . " మీకు బంధు దోషం మున్నది . అందుకనే మీకు మంచి రోజులు రావటం లేదు"అని ఆ చిక్కుడు స్వామీజీ అన్నాడు . చిక్కుడు స్వామీజీ అంటే చిక్కడపల్లి స్వామీజీ అని. ఈ యన మీద నాకు గురి కుదరక పోవును . కానీ ఒక యూట్యూబ్ వీడియో లో అయన "బంధు దోష నివారణార్ధం సంభవామి యుగే అని కృష్ణుడు చెప్పాడు అని అయన సెలవిచ్చాడు . కౌరవుల వల్ల పాండవులకు కలిగిన బంధు దోషాన్ని నివారించటానికి శ్రీ కృష్ణుల వారు జన్మించారు అని నేను ఎప్పటినుండో అనుకుంటున్నదే.అందు వల్ల అయన మీద నాకు గురి కుదిరింది . నేను వెళ్లి ఆయన్ను కలిసాను .

" నాకు బంధు దోషం బాగా వుంది . మా ప్రతి బంధువూ నన్ను చూసి ఏడ్చే వాడే . ఏమి చేయమంటారు " అని అడిగాను .

" దోషాలను బాపటంలో కృష్ణుడే మన గురువు . అందువల్ల బాల కృష్ణుడిని భజించండి . పెద్ద కృష్ణుడు వద్దు . ఇహ పోతే మీది ఏచేతి వాటము ? . కుడి చెయ్యినా ? ఎడమ చెయ్యినా ? మీరు ఎడమ చేతి వారైతే ఎడమ చేతి మీద కుడి చేయి చరుస్తూ   భజన చేయండి . అలాకాక మీరు కుడి చేతి వారైతే ఎడమ చేతితో కుడి చేయి చరుస్తూ భజన చేయండి . ఇకనుండి అన్నం కూడా రోజు వాడే చేయి వాడక ఇంకో చేతితో తినండి. సర్వ దోషాలు తొలగి పోతవి " అని చెప్పాడు .

" ఏమండీ - మా ఇంటిపేరు పార్ధ సారధి వారు . పార్ధ అన్న ఇంటిపేరు కు వన్నె తేవాలని నేనూ స్వవ్య సాచి లాగా నా అన్ని పనులూ రెండు చేతులతో అవలీలగా చేసి పారేస్తాను . మరిప్పుడు ఎలానో ?" అని నేను నామనసులో అంతర్మధనం చెంది , ని మాటని పైకే అన్నాను .

" అయితే అద్దం లో చూసుకుంటూ భజన , భోజనము చేయండి . అన్ని దోషాలు పోతవి . పైగా దోషాలు తొందరగా తిక మక పడతవి కూడా " అని అయన రెమెడీ చెప్పాడు .

ఈ మాత్రం దానికి ఆయన నన్ను చాల మొహమాట పెట్టి, ఎంతో ఒత్తిడి చేసేసి,   నానుండీ 5116 ల తాంబూలం అందుకున్నాడు .
గురువు గారినుండి సెలవు పుచ్చుకొని బయలు దేరుతూ ఉండగా .. గురు పత్ని గారు గుమ్మలో ప్రత్యక్షం ఐంది . " నాయనా దోసకాయ చేదు చూడకుండా కంది పప్పు ఉడకేసుకోకు . చివరికి "సుద్ద పప్పు తినే సుద్దపప్పు" అనిపించుకుంటావు అని నాకు హితవు చెప్పింది . నేను ఆమెకు ఓ నమస్కారం చెల్లించాను .

వారణాసి ఉమా శ్రీ రామకృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కథ.
"

5.ఇదేమి విషాదము ?   07-09-25

అరుణ హాస్పిటల్ లోకి మళ్ళీ అడుగు పెట్టింది. ఆమె బిడ్డని హాస్పిటల్లో చేర్చినపుడు - భర్త మరియూ మామగారితో తో కలిసి హాస్పిటల్కి వచ్చి 48 గంటల పాటు దేమునికి ప్రణమిల్లుతూ బిడ్డపక్కన కూచుని - వారూ వీరూ మందలించగా - ఇంటికి వెళ్లి ఒక గంటలో తిరిగి వచ్చింది . అందుకని అరుణ హాస్పిటల్ లోకి మళ్ళీ అడుగు పెట్టింది అన్నాను .
బిడ్డ పుడుతూ పుడుతూనే గుండెకు సంభందించిన ఎదో ఆరోగ్య లోపంతో పుట్టాడు . పుట్టిన మొదటి రొండేళ్లలో అది బయట పడలేదు . ఈమె మామగారు సుబ్బయ్య గారు అరపై ఆరు ఎకరాల భూస్వామి. మనవడు పుట్టినపుడు ఆరు ఎకరాలు అమ్మి ఖర్చు చేసాడు . ఆయనకు మనుమడు అంటే "అంత ఇష్టము" అని అనిపించుకోవాలనే అయన ఆరు ఎకరాలు అమ్మాడు కానీ చేతిలో డబ్బు లేక కాదు . నిజానికి అయన పరుపు కింద నే బోల్డు బంగారం ,బోలెడు నోట్ల కట్టలు ఉంటాయి . అవి చాలును దేనికైనా . పిల్లాడిని హాస్పిటల్కు తీసుకువస్తూ అయన పాతిక లక్షలు ఖర్చులకు అని పట్టుకొచ్చాడు . అంత ఖర్చు అవుతుంది అని కాక - ఎంత ఐనా తాను వెనక్కి తగ్గను అని చెప్పటానికే అయన అట్లా చేసాడు. ఇట్లాంటి మామగారు వున్నాడు కదా అనే అరుణ ఇంటికి వెళ్లి వచ్చింది .

" నా పిల్లడు యేడి ?" అని అరుణ అడిగింది . ఖాళీగా వున్నా బెడ్ చూసి .
అయన ఎవరో గానీ హాస్పిటల్ తరఫున పెద్ద రెస్పాన్సిబిలిటీ కాలాయన వచ్చి "అమ్మా మమ్మల్ని క్షమించాలి . మీరు అటు పోగానే బిడ్డ మరణించాడు . ఆ పిల్లవాడిని భుజాన మోసుకుంటూ మీ మామగారు మా కళ్ళు కప్పి ఏటో వెళ్లి పోయాడు .ఇదంతా సెక్యూరిటీ కెమెరాల్లో రికార్డు అయింది .అందర్నీ అలెర్ట్ చేసాము . కెమెరా రికార్డింగ్లు ని పోలీసులు పరిశీలిస్తున్నాబు " అని అనునయంగా చెప్పుకొచ్చాడు .
అరుణ కుప్పకూలి పోయింది . వైద్యులు ఆమెకు స్పృహ తెప్పించారు . ఇంతలో పోలీసులొచ్చారు . అరుణ భర్త కూడా వచ్చాడు . పోలీసులు అతనితో ఇట్లా చెప్పారు " సార్ మీ నాన్నగారు మరణించిన తన మనుమడిని భుజానికి ఎత్తుకొని శ్మశానానికి చేరుకొని అక్కడ నేలపై నోట్ల కట్టలు పరిచి దానిపై బిడ్డను పడుకోవపెట్టి   , ఆపై అక్కడనే వున్నా ఓ చెట్టుకు వురి వేసుకొని మరణించాడు .అయన జేబులో ఓ కాగితం దొరికింది . ఇదుగో చదువుకోండి అని ఇచ్చారు.
అందులో అయన ఇట్లా రాసి వుంది . 'వీడికి ఏదన్న అయితే నేను జీవించి ఉండలేను అని నమ్మే వాడిని. కానీ జీవించే వున్నాను . నా మాటలు నీటి మూటలు అయినట్లు అనిపించింది
.

నీవు లేందే నేను జీవించి వుండలేనురా నాయనా" అని నేను వాడితో అనేక మార్లు అన్నాను . కానీ జీవించే వున్నాను . వాడితో పాటుగా, జీవచ్ఛవంగా వున్నా నన్ను కూడా పాతి పెట్టమంటే ఎవరూ ఒప్పుకోరుకదా ? అందువల్ల శవంగా మారు తున్నాను . మమ్మల్ని ఇద్దర్నీ కలిపి
పాతి పెట్టండి . సెలవు "
"పోయిన కొడుకు స్థానే ఇంకొకడు పుట్టకపోడు. పోయిన మామగారు తిరిగి పుట్టు తారా ? పుట్టితే వారు నా కడుపుని పుట్టాలి " అని అరుణ మరల మరల భోరుభోరున విలపించింది. ఇదేమి విషాదమని ? మా అమరావతి స్మశాన వాటికలో పంచ భూతాలు అనుకోని ఉండవచ్చు .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ..

నవ్వు తెప్పించే కధలు అనేకం రాసాను . విషాదం తెప్పిద్దామని ఇలా కల్పనా చేసి రాసాను . నిజం అనుకో వద్దు .

4.వారింటి కోడలు **06-09-25**

మామగారు కోడల్ని అడిగాడు " అమ్మాఈ , చక్కగా ఎప్పటికి వంట చేస్తావమ్మా ?" అని . " చేస్తాను మామయ్య గారు . మాది డాక్టర్స్ ఫామిలీ కదా ? .మా నాన్న గారు ఎప్పుడూ అంటూ వుంటారు ."మందులు ఇచ్చో - ఇవ్వకో నలుగుర్ని చంపినాక గానీ మనం మాంచి డాక్టర్లము కాలేము" అని . ఈరోజున అత్తగారు నా చేత వంట చేయించటానికి ఒప్పుకుంటే - నేను రేపో ఎల్లుండో మంచి వంట చేస్తాను "
ఈ సమయంలో అత్తగారు పూజ చేసుకుంటున్నది . ఆమె చదువుతున్న మంత్రాన్ని ఆపి - " ఈ పూట వంట కోడల్ని చేయమని ఆర్డర్ ఇవ్వకండి . మన కోడలి చేతి వంటతిని ఇప్పటికి ముగ్గురు పోయారు .నాలుగు చావుల తరువాత డాక్టార్ మంచి డాక్టర్ అయినట్లు - తన వంటకు కూడా నలుగురు బాలి అయితే - ఆపై తాను మంచి వంటగత్తె గా మారుతానని కోడలికి చాలా ఆత్మ విశ్వాసంగా వుంది . నేను ఎట్లాగో అంటే బ్రతిమాలో బామాలో ఇప్పటి దాకా ఆ అమ్మాయి వంట ఇంటి జోలికి రాకుండా చూస్తూ వున్నాను . ఆమె పుట్టింటిలో ముగ్గురు అయినారు . ఇంతలో పెళ్లి అయింది . మన కోడలిగా వచ్చింది . ఇప్పుడు మనింటి నుండి ఇంకొకరిని కలుపుకుంటే మంచిగా వంట చేయటం దానంతట అదే వస్తుందని కోడలి ఆత్మ విశ్వాసం . మీరు నన్ను కాదని కోడలి వంటకు మొగ్గు చూపారంటే - నే చూస్తూ ఊరుకోను . ఇది నా పసుపూ కుంకాల సమస్య " అన్నది .
వారణాసి శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి సొంత కధ

ఈ కథ కేవలం నా ప్రొఫైల్ లోనే ఇప్పటి వరకూ 25 కు మించిన లైక్స్ పొందింది . ఆరు కామెంట్స్ కూడా వచ్చాయి .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి - స్వంత కథ

3.మా పనిమనిషి 05-09-25

మాకొ పని మనిషి వున్నది. "నిన్న మీ పనికి వస్తూ ఉంటే ఓ పాము నా వెంట పడిందయ్యా . ఆ పాముని మా ఇంట్లో చూసి కర్ర పెట్టి బెదిరించాను . దాంతో అది నా మీద పగబట్టి నావెంట పడింది అన్నది . ఈ కారణంగా ఆమె నెలలో వారం రోజులు మా ఇంటి లో పనికి మంగళం పడింది . ఇంకా పాడుతూనే వుంది . దీనిని పట్టి ఆమె ఉట్టి అమాయకు రాలు అనుకొన్నానే కానీ ఆమె మమ్మల్ని వెర్రి కుట్టెలను చేస్తున్నాడని అనుకో లేక పోయాను ..

ఆమె మా ఇంటిలో పనికి కుదిరి నపుడు మా ఆవిడతో " అయ్యగారు చాల మంచి వారని -శ్రీ రాముని లాంటోళ్ళు అని అందరూ చెపితేనే పనిలోకి చేరాను " అని నా ఎదురుగానే చెప్పింది . ఆమె మీద నాకు అభిమానం పెరిగింది.

పని మనుషులంటే-- ఇంటి యజమానులకు చులకన కాబట్టి , ఆమె ఆమె శీలానికి ఏమీ భంగం కలుగని ఇంటిలో పనికి కుదిరినందుకు ఆనందిస్తున్నాను అని చెప్పేటందుకు అట్లా అన్నదని
నేను అనుకోవాల్సి వచ్చింది. ఆపై నేను కూడా "శీలవంతుడు - శిలాజిత్తు " పాత్ర పోషించ సాగాను. ఆమె కనీస మాత్రం అందంగా లేక పోయినా కూడా

ఒకానొక రోజున మా పిల్లలు ఊరినుండి వచ్చారు . అందుకు గానూ మా పనిమనిషికి ఎక్స్ట్రా మనీ మా అబ్బాయి ఇచ్చాడు . అది మా పని మనిషికి చాలలేదు. "అయ్యా గారూ . అబ్బయి గారు కొంచమే ఇచ్చాడు . మీరు ఇంకాస్త ఇవ్వండయ్యా " అని అడిగింది . నిజానికి మా అబ్బాయి నేను చూస్తూ ఉండగా ఒక వేయి ఇచ్చాడు నాలుగు రోజుల పనికి.
" నేను వారిని కాదని నీకు అదనంగా డబ్బు ఇవ్వటమంటే - మా తండ్రీ కొడుకుల మధ్య విభేదాలు వచ్చి మాట్లాటలు - పోట్లాటలు జరుగుతవి . వాళ్ళు ఏమి ఇచ్చారో అదే ఫైనల్. నేనేమీ ఇవ్వ " అని నేను సీరియస్ గా చేప్పాను . ఆమె విన్నది .

ఇహ ఆ మరునాడు పని లోకి వచ్చి , మా పిల్లల బట్టలు , వారు తిని వుంటారు అనుకున్న కంచాలు, ప్లేట్స్ , గ్లాసులు వదిలి వేసి - మేము రెగ్యులర్ గా వేసే బట్టలు - గిన్నెలు మాత్రమే తోమి అక్కడ పెట్టి " మా పిల్లల మీద తన నిరసన మాకు తెలియ పరిచి వెల్లి పోయింది . మా

పిల్లలు వున్నా వారం రోజులు ఇట్లాగే చేసింది . ఆమెకు లొంగేదేమిటిలే అని మేము కూడా ఆమెతో బేర సారాలకు దిగలేదు.

చివరికి నాకు మీతో ఇట్లా చెప్పాలి అనిపించి.ఈ కథ రాసాను
" ఈ పని మనిషికి - లేదా అందరు పని మనుషులకు తమ " శీలం దోపిడీ" అవుతుందన్న భయం కన్నా తమ "శ్రమ శక్తి " దోపిడీ అవుతుందనే భయమే ఎక్కువగా ఉంటుంది . కాబట్టి ఇంటి ఇల్లాళ్లు ఈ విషయం స్పష్టం గా తెలుసుకుని తమ పతి దేవునికి - పవిత్రత కలిగిన పని మనిషికి మధ్య ఎదో వున్నదని ఆలోచిస్తూ బుర్రలు పాడు చేసుకోవద్దు .
ఇహ " మొగవారు ఇంటి పని మనిషి శీలం కోసం ప్రయత్నించా వద్దు .అది సుద్ద వేస్టు . ఎందుకంటే - మీతో కలిసి ఆమె ఏదన్న శృంగార ఘట్టము లో పాల్గొన వలిసి వస్తే - అందులో తాను పడ్డా "శ్రమ" దోపిడీ అయ్యిందే అనే ఫీలింగుతో - ఆమె మీనుండి హెచ్చు మూల్యం తప్పక వసూలు చేసి తీరుతుంది . కాబట్టి మీరు ఆమెకోసం ఎట్లాంటి ప్రయత్నాలు చేయవద్దు .

ఈ శ్రమ దోపిడీ గురించిన అవగాహన అట్టడుగు స్థాయివరకూ వెళ్లినందుకు నామ్యూనిస్టులు ఎంతేన సంతోషించా వచ్చు నని నా అభిప్రాయము .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి స్వంత కథ

2.గుంటూరు నామంబు వెనుక 28-08-25

అప్పుడెప్పుడో అక్కడెక్కడో ఒకడున్నాడు . వాడికి రొండు చెవు లు . ఆ చెవుకు గంటలు . వాడ్ని ఘంటా కర్ణుడు అన్నారు . ఈ గంటలు గుడి గంటలా ? బడి గంటలా ? ఎద్దు మెడలో వ్రేలాడ గట్టే లాంటి గంటలా ? అన్నది ఎవరూ స్పష్టం చేసినట్లు లేదు .

తల్లి పూజలు చేసి హారతులిచ్చి గంట మోగిస్తూ ఉంటే పిల్లలు ఆ గంటకు అట్రాక్ట్ అయినట్లు మరి దేనికీ అవరు . ఆ గంటను కాడ గంటలు అంటారు . ఆ కాడను గుప్పిట్లో బిగించి పట్టి ఆడటం పిల్లలకి పరమానందం మహదానందం గా ఉంటుంది . దీనిని బట్టి ఘంటాకర్ణుని చెవులకు వున్నవి ఈ కాడ గంటలని - ఈ గంటలకు తాళ్లు కట్టి గంటా కర్ణుని వాళ్ళ అమ్మ వాడి చెవులకు వేలాడవేసి ఉంటుంది - అంతే కానీ గంటలు పెట్టి చెవులు కుట్టించినాదని నేను అనుకోను .

ఇదేదో వూళ్ళో లక్షిం నారాయణ గారని - ఓ తపాలా మాష్టారు గారు వున్నారు . అయన తపాలా ముద్రను చేబూని అతి బలం తోని తపాలా కవర్ల మీద గుద్దటం చూసి స్పూర్తి పొందిన బాల బాలుడు ఒకడున్నాడు . వీడు వీడికి దొరికిన స్పూర్తి కొద్దీ ఒక కాడ గంటను

చేపూని - అదే తపాలా ముద్ర అన్నట్లు - ఎదుటి వారి తలకాయ ఏ ఓ తపాలా కవరు అన్నట్లు ఓ బాదు బాదే వాడు . ఇట్టి వీడిని ఘంటా హస్తుడు అన్నారు .

ఇది వాడి ముద్దూ ముచ్చట అనుకుంటూ వాళ్ళ అమ్మమ్మ వాడి దెబ్బ తిన్నది . ఆపై చచ్చాను రా దేముడా అని అరిచింది . ఆవిడా ఎవరో చచ్చాను అని మొత్తు కుంటున్నది - చచ్చాను గానీ నన్నింకా ఎవరూ పైకి తీసుకు పోలేదేమి అని ఆమె ఆక్రోశిస్తున్నది ఏమా ? అని యమా ధర్మ రాజులవారు అనుకున్నారు . ధర్మానికి ఎదో లోటు జరిగింది అని ఫీల్ ఐన యములవారు నేరుగాను స్వయంగాను వచ్చి వీడి అమ్మమ్మను కైలాసం పట్టుకెళ్ళాడు . దీనర్ధం ఘంటా హస్తుడి చేతుల్లో ని గంట ముద్ర నెత్తిన పడ్డ వారు తక్షణం కైలాస వాసానికి పోయినారని . మొత్తము మీదా వీడు వాడి అమ్మమ్మ గారింటిలో మూడేళ్ళ ప్రాయం వరకూ వున్నాడు. ఈ కాస్తులో , వీడి కారణంగా ఏడుగురు కైలాసానికి ఏగారు . అప్పుడు వీడు అమ్మమ్మ గారింటినుండి నానమ్మ గారింటికి ముద్దులు కుడవ వచ్చాడు . అప్పటి నుండి వీడికి ఐదు ఆరు ఏండ్లు వచ్చేసరికి వీడి గంట దెబ్బకు నాయనమ్మ ఇంటి పార్టీ వారు , మరి ఆరుగురు హరీ అన్నారు . మొత్తము మీద కలిపి డజను అన్నట్లు .

దీనంతటి వలనా ఘంటా హస్తుడు ఎంతో బాల్య ప్రఖ్యాతి పొందాడు . వీడు పెద్ద అయ్యనక వీడు ఉంటున్న ఇంటిని ఘంటా వాడి ఇల్లు అన్నారు . వీడు పెద్ద ఐ , వీడి వంశం చిలవలు పలవలు వేసి - ఇంతై వటుడింతై అన్నట్లు విస్తరించి - వారితో సగం వూరు నిండి పోయింది . ఘంటా హస్తుడు సాధించిన నామము వలన వీరందరూ "ఘంటా వారు "అనే ఇంటి పేరుతో పెరిగారు. బోలెడు అంత మంది "ఘంటా" వంశస్తులు ఒక చోట కాపురం వున్నా ఆ ఊరి పేరు "ఘంటా వూరు" గా మారింది . ఇప్పుడు అర్ధం అయ్యిందా" ఘంటా వూరు" కాస్తా గుంటూరు ఐంది అని.

తెలిసి తెలియని వారు గుంటూరు అనే పేరు గురించి ఎన్నో చారిత్రక సత్యాలు చెపుతారు . అవ్వేవిఁ నిజం కాదు . నా కేమీ తెలియదని నాకు తెలియటం వల్ల నేను ఇట్లాంటి కధ చెప్పాను.
మీకేమీ తెలియదని మీకు తెలియక పోవటం వల్ల ఈ కధ నిజమగునా ? ఏమి ? అని మీరు అనుకోవచ్ .

ఇంతకు ముందు - ఘంటా హస్తుడు మూడు సంవత్సరాల ప్రాయం వరకూ అమ్మమ్మ గారింట్లో నే వున్నాడు అని చెప్పాను . వీడి నాన్న - నా భార్య అట్లా పుట్టింటిలోనే తిష్ట వేసివుండే ఎట్లాఅని - ఫీల్ అయి ఆమెను కాపురానికి లాక్కొచ్చుకోలేదా ? అని మీకు అనుమానం రావచ్చును .
వీడి అమ్మమ్మ ఇల్లు బ్రాడీ "పేట"లోనూ , నానమ్మ ఇల్లు ఆరండల "పేట"లోనూ ఉన్నందు వల్లనూ -వీడి నాన్నకు " ఇట్లా పోయి అట్లా రావటానికి వీలుండటం వల్లనూ " వీడు మూడేళ్ళ

పాటు అమ్మమ్మ గారింట్లో నే ఉండటం జరిగింది . అమ్మమ్మ చేసిన అతి ముద్దు వల్లనూ కూడా ఈ కధ జరిగింది .

నేను అనేది ఏమిటంటే - గుంటూరు అనే వూరు పేరు కన్నా - ఆరండల పేట , బ్రాడీ పేట లు మరింత ప్రాచీన మైనవి . "పేట" అని పలుక వలిసిన దాన్ని మీరు "పేట " అని పలుకుతూ వున్నారు అంతే .

ఒక ప్రహసనపు - లాంటి సృష్టి కోసం ఈ కల్పితాన్ని రాసినది - వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి . ఈ కథను రాయమని నా మనుమడు "ఉమా నిఖిల్ నందన్ "ప్రోత్సహించాడని నేను చెపితే మీరు నమ్మక పోవచ్చును అనుకుంటాను .

1.వనంలో పులి **9-08-25**

ఇది అమరావతి నేలలో పుట్టిన అమరావతి కధ .

నేనున్నూ మా పెద్ద బావగారున్నూ కలిసి అటు పోతూ వున్నాము . ఎదురునుండి వస్తున్న ఆయననుు చూసి నేను తలవొంచుకున్నాను . ఎందుకంటే అయన మా తెలుగు మాస్టారు .ఏ మాస్టారు నైనా కెలకడం మనకే మంచిది కాదు అనే అనవసర భయము వున్న పన్నెండేళ్ల వయసు ల నేనున్నాను కాబట్టి అలా తల వంచు కుకున్నాను .

మా పెద్దబావగారు ఇంకో వూళ్ళో ఎక్కడో వుండే స్కూల్ లో తెలుగు మాస్టర్ గారు. అందువలన అయన భయ పడకుండా "మాస్టారు ? ఎలావున్నారు ? ఆరోగ్యం ఎలావుందీ ? అని ప్రశ్నించాడు . మా తెలుగు మాస్టారు అంటే అనారోగ్యం అనేది తన దరి దాపులకు కూడా రాదని నమ్మే మనిషి . అందుకని కాస్త భగ్గుమన్న ట్లె " నాకేం వచ్చింది ? వనంలో పులిని " అని సమాధానం చెప్పి అయన దారి ఆయన పట్టాడు . అప్పుడు ఏదో కొంచెం వర్షం పడుతూ వుంది .నడిచి పోతూ వున్న ఆయన్ను చూస్తూ మా బావగారు " వనంలో పులా ? వర్షంలో పిల్లేమీకాదూ ?" అని కామెంట్ చేసాడు .

అప్పటినుండీ నేను మా తెలుగు మాస్టారికి "వనంలో పిల్లి " అనే మారు పేరు పెట్టి దాన్ని మా స్కూల్ అంతటా మారు మోగించాను . చివరకి అయన . ఆ వ్యాప్తి కి నేనే కారణం అని కనిపెట్టి నాకొక క్లాస్ పీకాడు . తనకొచ్చినా మారు పేరుకు చింతించిన ఆయన ఇట్లా చెప్పాడు "మీ బావ తెలివికలవాడు . గ్రహిస్తాడు అనుకున్నాను . కానీ పప్పులో కాలేసాడు . నువ్వు నన్ను కాస్తా పిల్లిని చేసావు . దుర్గమ్మ వారు వనం లో ఉంటుంది . ఏదో ఒక పులికూడా అక్కడే

ఉంటుంది . అమ్మ వారిని ఎక్కించుకు తిప్పటానికి పులి ప్రతినిత్యం దుర్గమ్మ దెగ్గరికి వెళ్లాల్సిందే . ఇది రావాల్సిందే అని దుర్గమ్మ కోరుకోవాల్సిందే . అట్లాంటి పులికి జబ్బు వస్తే ఎట్లా ? జబ్బు రాకుండా అమ్మ వారే కాచుకుంటుంది . నేను ఏరోజు నాగా పడకుండా మన అమరేశ్వరుడు - చాముండేశ్వరీ అమ్మవారి గుడికి పోయే నియమం పెట్టుకున్నాను . నన్ను ప్రతి నిత్యం చూడాలని ఆమె నియమం పెట్టుకున్నది . ఇక నాకేమి జబ్బు వస్తుంది చెప్పు ?" వనంలోని పులికీ రాదూ - నాకూ రాదు అని నేను అన్నాను " అని నాకు బోధపరిచాడు . దీంట్లో ఎంతో దాగుందని నాకేదో తట్టి , నేను చేసినా పని బ్యాడ్ అని ఫీల్ అయినాను . ఇప్పుడునేను ఎదో ఉద్యోగి నైనాను . అయన పదవీ విరమణ పొందాడు . ఈ మధ్యన ఎప్పుడో నేను అమరావతి వూళ్ళో ఉండగానే " తెలుగు మాస్టారు ఇప్పుడే మరణించారు" అని ఎవరో కబురు చెప్పారు . నేను కడపటి వీడ్కోలుకు వెళ్ళాను . "అయన పార్థివ దేహాన్ని కొంత దూరం తీసుకు వెళ్ళాక వున్నట్లుండి వర్షం లంకించుకుంది . ఈ శవయాత్ర ఆపకూడదు కాపట్టి తప్పదు అనుకున్నవాళ్ళు ముందుకు కదిలారు . నేను ఓ చెట్టుకింద ఆగి " అదిగో వనంలో పులి వెళ్ళిపోతూ వుంది " " స్మశానం అంటే శివుని ఆవాసము . శివుడు ఎక్కడుంటే దుర్గమ్మ కూడా అక్కడే ఉంటుంది . స్మశానంలోకి వచ్చిన ఈ పులిని చూసిన ఆ దుర్గమ్మ " ఈ పులి రేపటి నుండి నా దర్శనానికి రాదు కదా ? " అని విచారపడి కన్నీరు తిప్పుకుంటుందేమో అని నాకు అనిపించింది .

ఎండకాని వాన కానీ ఏమైనా కానీ -- అన్నట్లు మా మాస్టారు ఆ అమరేస్వరుని - బాలచాముండీ మాతను నిత్యం దర్శించుకునే అలవాటును - ఏ పాతికో లేదా ముప్పై ఏండ్ల ప్రాయంలో నో మొదలుపెట్టి ఈ ఎనభై ఏండ్ల ప్రాయం లో పరమ పదించారు అనుకుంటే . ఈ నియమంతో అయన ఓ అర్ధ శతాబ్ది జీవితాన్ని గడిపాడు కాబట్టి , ఈయన రాకపోవటాన్నీ అమ్మవారు గుర్తించి , తన మాతృ తత్వాన్ని బట్టి , ఈ వనంలోని పులి నిమిత్తం ఓ నిట్టూర్పు విడిచే ఉంటుంది . జీవికి అది చాలును .

వారణాసి ఉమా శ్రీ రామ కృష్ణ అఫ్ అమరావతి యొక్క సొంత కధ .



